## నలుగురు గంజాయి నిందితుల అరెస్టు

- 18కిలోల గంజాయి, రెండు బైక్‌లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, నవంబర్ 11: గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేశామని ఎస్పీ అఖిల్‌మహాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి 18కిలోల గంజాయి, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో గంజాయి నిందితుల వివరాలను వెల్లడించారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రణీత్, కృష్ణ, హషిత్ కొన్ని రోజులుగా జల్సాలకు అలవాటు పడ్డారు. దీంతో వారు కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కపూర్‌కు చెందిన బట్ట రవీందర్ దగ్గర గంజాయి కొనుగోలు చేసి స్థానికంగా విక్రయిస్తున్నారు. కాగా శనివారం పట్టణంలోని మానేరు వాగు ఒడ్డున గల మున్నూరుకాపు సంఘం భవనం దగ్గర రూ. 30 వేలకు రవీందర్ దగ్గర గంజాయిని కొనుగోలు చేస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేయగా, ఏ1 నిందితుడు పరారీలో ఉన్నాడు. వారి వద్ద నుంచి 18 కిలోల గంజాయి, రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని అక్రమంగా రవాణా చేసిన, కొనుగోలు, అమ్మకం చేసిన పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. నిందితులను పట్టుకున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ కట్ల రవీందర్, రవీందర్‌నాయుడు, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ అక్షర్, మహిపాల్, శ్రీనివాస్, సిరిసిల్ల టౌన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ సీఐ రవీందర్, ఎస్ఐ రవీందర్‌నాయుడు సిబ్బంది ఉన్నారు.

## 'బండి'కి బీసీ బిడ్డ ఉసురు తగులుతుంది

- యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మీరాల భాస్కర్‌యాదవ్



వేములవాడలో బీజేపీ నాయకురాలు తుల ఉమను పరామర్శిస్తున్న యాదవ సంఘం నాయకులు

వేములవాడ, నవంబర్ 11: తుల ఉమకు టికెట్ ఇచ్చినట్లే ఇచ్చి మోసానికి పాల్పడిన బండి సంజయ్‌కి బీసీల ఉసురు తగులుతుందని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మీరాల భాస్కర్‌యాదవ్ మండిపడ్డారు. శనివారం ఆయన వేములవాడ పట్టణంలో తుల ఉమను కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. 33శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి, ఆడబిడ్డలకు అన్యాయం చేస్తున్న ప్రధాని మోదీ, ఎంపీ సంజయ్‌ని బీసీ బిడ్డలు నమ్మవద్దన్నారు. బీసీ బిడ్డనని చెప్పుకుంటూ.. బీసీ బిడ్డలను నట్టేట ముంచుతున్న బండి సంజయ్‌కి గొల్లకురుమలు ఓటు ద్వారా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీలతో పెట్టుకుంటున్న బీజేపీ రాష్ట్రంలో తుడిచిపెట్టకుపోతుందని విమర్శించారు. అనంతరం నాయకులు ఆమెను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఇక్కడ మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ బండ నర్సయ్యయాదవ్, యాదవ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు జగ్గాని మల్లేశంయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి సంతోష్, జిల్లా నాయకులు వెంకన్నయాదవ్, జడల శ్రీనివాస్‌యాదవ్, తొట్ల రాములు, కేంద గంగాధర్, గీస మధు, మ్యాకల ఎల్లయ్యయాదవ్, సంతోష్‌యాదవ్ ఉన్నారు.

## బీజేపీతో బీసీలకు అన్యాయం




తిప్పాపూర్‌లో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కుర్మసంఘం నేతలు

వేములవాడ రూరల్, నవంబర్ 11: బీజేపీతో బీసీలకు అన్యాయం జరుగుతున్నదని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని కుర్మ యువ చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో ప్రధాని మోదీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీ సంజయ్, ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను కుర్మ యువచైతన్య ఆధ్వర్యంలో దహనం చేశారు. బీసీ బిడ్డకు పార్టీ టికెట్ ఇచ్చి వెనక్కి తీసుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. బీసీలకు అన్యాయం చేసిన బీజేపీ ఈ ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. ఇక్కడ కుర్మ యువ చైతన్య సమితి నాయకులు, కుర్మ సంఘం నేతలు ఉన్నారు.



గంభీరావుపేట: నాగంపేటలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు



ఎల్లారెడ్డిపేట: వెంకటాపూర్‌లో బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో చూపిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

# అభివృద్ధి చేసిన కేటీఆర్‌ను ఆశీర్వదిద్దాం

- దేశంలో తెలంగాణ పథకాలే ఆదర్శం
- గ్రామాల్లో జరిగిన ప్రగతిని ఇంటింటా వివరిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు




ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

గంభీరావుపేట, నవంబర్ 11: పల్లెలను అభివృద్ధి చేసి, నియోజకవర్గ రూపు రేఖలు మార్చిన మంత్రి కేటీఆర్‌ను మరోసారి ఆశీర్వదిద్దామని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్ అన్నారు. మండలంలోని నాగంపేటలో శనివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలు, కేటీఆర్ చేసిన అభివృద్ధి, మ్యానిఫెస్టోపై ప్రజలకు క్లుప్తంగా వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, నర్ర రాజిరెడ్డి, మహేశ్‌రెడ్డి, రాజం తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 12: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. శనివారం పలు గ్రామాల్లో ఇంటింటా ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై అవగాహన కల్పించారు. వెంకటాపూర్‌లో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో, గొల్లపల్లిలో ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్ నాయకులు మామిండ్ల తిరుపతిబాబు, కోల నర్సయ్య, అందె సురేశ్, పాటి దేవయ్య, పంతంగి సతీశ్, ఉప్పుల రాజిరెడ్డి, సతీశ్‌రావు తదితరులు ఉన్నారు.

వీర్నపల్లి, నవంబర్11: పల్లెల్లో కేటీఆర్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రంగంపేటలో జడ్పీటీసీ గుగులోత్ కళావతి, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, సీతరాంనాయక్‌తండాలో ఎంపీపీ మాలోత్ భూల, భూక్యతండాలో మాజీ మండలాధ్యక్షుడు శ్రీరాంనాయక్, జడ్పీ కో-ఆప్షన్ చాంద్‌పాషా, అడవిపదిరలో ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, గర్జనపల్లిలో సర్పంచ్ గౌర్రె కరుణ, వీర్నపల్లిలో సర్పంచ్ పాటి దినకర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తులసీరాం, సర్పంచులు లింగం, భారతి, రవినాయక్, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు కళ, ఉపసర్పంచ్ బోయిని రవి, నేతలు భాస్కర్, సంతోష్, రాజేశ్, శేఖర్, ప్రభాకర్, దేవరాజు, చిరంజీవి, రఘు, తిరుపతి, రమేశ్, రామస్వామి, ఆనందం, నాగరాజు, ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, నవంబర్ 11: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని 7వ వార్డులో తంగళ్లపలి మండలం జిల్లెల్ల, మండెపల్లి, చీర్లవంచ, బద్దెనపల్లిలో ఎంపీపీ పడిగెల మానస ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, పుర్మాణి రాంలింగారెడ్డి, పడిగెల రాజు, పెద్దూరి తిరుపతి, ఎడ్మల మంజుల రెడ్డి, సద్ద రోజ, బండి జగన్, ఎండీ హమీద్, బాలకృష్ణ, కందుకూరి రామాగౌడ్, వెంగల రమేశ్, అనిల్, భిక్షపతి, మనోహర్, సురేశ్, పరశురాములు, వెంకటరంగం తదితరులు ఉన్నారు. కాగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రగుడు, చంద్రంపేట, పెద్దబోనాల, రాజీవ్‌నగర్, పెద్దూరు, సర్దాపూర్, జగ్గారావుపల్లె, ముష్టిపల్లిలో బీఆర్‌ఎస్ నేతలు జోరుగా ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో అర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గిరాములు, కౌన్సిలర్లు పోచవేణి సత్య, భూక్య రెడ్యానాయక్, లింగంపల్లి సత్యనారాయణ, కల్లూరి లత, ఒగ్గు ఉమ, రాజేశం, పాతూరి రాజిరెడ్డి, ఎరవెల్లి వెంకటరమణరావు, గండ్ర రమేశ్‌రావు, జూపల్లి శ్రీనాథరావు, కల్లూరి మధు, వీరగోని శ్రీనివాస్, షేక్ అలీ, పోచవేణి ఎల్లయ్యయాదవ్, బూర తిరుపతి, భాస్కర్‌రెడ్డి, ప్రభుదాస్, నర్సయ్య ఉన్నారు.



తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటలో గ్రామస్తులతో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు



వీర్నపల్లి: భూక్యాతండాలో ప్రచారం చేస్తున్న మాజీ మండలాధ్యక్షుడు శ్రీరాంనాయక్



వీర్నపల్లి: అడవిపదిరలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



తంగళ్లపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ మానస, ప్రజాప్రతినిధులు, నేతలు



జిల్లెల్లలో ప్రచారం చేస్తున్న సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మధు, నేతలు